పరిశుభ్రంగా ఉంచండి

నెల్లూరు(బారకాసు): నగరంలోని ఏడు అన్న క్యాంటీన్లలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ వైఓ నందన్ నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక మద్రాసు బస్టాండ్ కూడలిలోని అన్న క్యాంటీన్ను కమిషనర్ శుక్రవారం సందర్శించారు. ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం 31వ డివిజన్ తుమ్మల లేఅవుట్, లాయర్స్ కాలనీ, నిర్మల నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వివిధ లేఅవుట్లలో రోడ్లను కొలతలు వేసి మాస్టర్ డేటా ప్లాన్‌తో సరి చూశారు. భవనాలకు కొలతలు వేసి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. స్థానిక వీఆర్ పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి, అభివృద్ధి పనులను పరిశీలించి వివిధ సూచనలు జారీ చేశారు.

ప్రకటన

నా క్లయింటు ... శ్రీ గడ్డె రమణయ్య తండ్రి గడ్డె వెంకయ్య గారి ... గడ్డె రమణయ్య మరియు గడ్డె నరసయ్య గార్లు ... తే: 02-06-1982దిన చెముడుగుంట పెద్ద పెంచలయ్య గారి వద్ద రిజిష్టరు విక్రయ పత్రం Doct.No. 2214/1982 ద్వారా ... సదరు గడ్డె నరసయ్య గారు ... గడ్డె రమణయ్య గారికి ... తే: 02-05-1994 దిన రిజిష్టరు ... పత్రం Doct.No. 2073 / 1994 ద్వారా ... గడ్డె రమణయ్య గారికి ... గడ్డె రమణయ్య గారు ... Doct.No.2214 / 1982 ఒరిజినల్ విక్రయ పత్రం గడ్డె రమణయ్య గారి వద్ద ... తే: 03-05-2025దిన ... SHO, నెల్లూరు రూరల్ PS వారు ... 10 రోజులలోగా ...

షెడ్యూలు

SPSR నెల్లూరు ... గ్రామ పంచాయతీ ... సర్వే నెం. 547, S.No. 315/1, ... 1.50 ... భూమి ...

యస్.శ్రీనివాసమూర్తి, B.A., B.L.,
అడ్వకేట్, 16/1085, Trunk Road, Nellore.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు (పొగతోట): జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో పాటు వైఎస్సార్‌సీపీ రూరల్ సమన్వయకర్త ఆనం విజయ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జెడ్పీ కార్యాలయంలో కలిసి వివిధ అంశాలపై చర్చించారు.

సహకార సభ్యులకు శిక్షణ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఉన్న డీసీసీ బ్యాంక్‌లో జిల్లా సహకార సంఘాల సభ్యులకు 'సామర్థ్యాల నిర్మాణం– సుపరిపాలన' అనే అంశంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌గా డీసీఓ గురప్ప పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం పలు సూచనలు చేశారు. డీసీసీబీ సీఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. దాత విజయమోహన్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ పొన్నం రవిచంద్ర, కోశాధికారి గోపినాథ్, వాకర్స్ మాజీ గవర్నర్ రాఘవేంద్ర శెట్టి, డీవీ సుబ్బరాజు, చంద్రమౌళి, రాజా రమేష్, గఫార్, రమేష్ పాల్గొన్నారు.

అమ్మణ్ణి సేవలో..

నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారిని ఇన్‌కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ డాక్టర్ వి.శ్రీధర్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈఓ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫీజుల పెంపును నియంత్రించాలి

నెల్లూరు (టౌన్): కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పెంపును నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేంద్ర తెలిపారు. స్థానిక బాలాజీనగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మరికొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కార్పొరేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజులు పెంచేస్తున్నాయన్నారు. పాఠశాలలు, కళాశాలల్లోనే యూనిఫాం, పుస్తకాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇవి జిల్లా విద్యాశాఖాధికారులు తెలిసినా మిన్నకుంటున్నారన్నారు. సమావేశంలో నాయకులు దేవేంద్ర, నాని, దివేష్, కార్తీక్ పాల్గొన్నారు.

సీపీఎం నేతల ర్యాలీ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సమైక్యత యాత్ర ముగింపు సందర్భంగా నగరంలో సీపీఎం నేతలు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక వీఆర్సీ కళాశాల మైదానం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో మతపరమైన విభజనలకు తావులేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని కోరారు. పార్టీ రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, నాయకులు పెంచల నరసయ్య, అబ్దుల్‌అజీజ్, సతీష్, సుధీర్, షాహినాబేగం, మాలకొండయ్య, రాజారత్నం, శ్రీనివాసులు, సుజాతమ్మ, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

'అపోలో'లో నోటి కేన్సర్‌పై పరీక్షలు

నెల్లూరు(అర్బన్): ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నుంచి అపోలో ఆస్పత్రిలో నోటి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నామని ఆస్పత్రి మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీరామ్‌సతీష్ తెలిపారు. సీనియర్ ఆంకాలజిస్ట్ హరిత, సర్జికల్ ఆంకాలజిస్ట్ జీవీవీ ప్రసాద్, ఈఎన్‌టీ సతీష్, నాగేంద్రలతో కలిసి శుక్రవారం అపోలో ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నోటిలో మానని పుండ్లు, ఎరుపు లేదా తెలుపు మచ్చలుంటే కేన్సర్‌గా అనుమానించాలన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని పలు సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుగంగ సబ్‌స్టేషన్ పరిధిలోని సంజయ్ గాంధీ, ఇందిరా గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, అదేలా హరనాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో పినాకిని అవెన్యూ, మధురానగర్, హరనాథపురం, వెలగచెట్టు సంఘం, రాజీవ్‌గాంధీ కాలనీ, అపోలో హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదన్నారు.

రెండు రోజులపాటు వార్షికోత్సవం

నెల్లూరు(బృందావనం): పద్మావతి నగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం ఉదయం వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ఉంటుందని మందిర మేనేజింగ్ ట్రస్టీ పి.మధుసాయి తెలిపారు. అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను శ్రీసాయిమాత నిత్య అన్నప్రసాదాలయం, ద్వారకామాయిలో శుక్రవారం ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు వేడుకలు ఉంటాయన్నారు.

ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా



మాట్లాడుతున్న ఆనం విజయకుమార్‌రెడ్డి

నెల్లూరు సిటీ: రూరల్ పరిధిలోని కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వైఎస్సార్‌సీపీ రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి అన్నారు. చింతారెడ్డిపాళెంలోని ఆయన నివాసంలో 35, 36 డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సమస్యను తన సమస్యగా భావిస్తానని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. కాగా పార్టీ 35, 36 డివిజన్ ఇన్‌చార్జిలుగా రంజిత్‌కిరణ్, సాయిలను నియమించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ మండలాధ్యక్షుడు పుచ్చలపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, 28వ డివిజన్ ఇన్‌చార్జి నెల్లూరు మదన్‌మోహన్‌రెడ్డి, వివిధ విభాగాల అధ్యక్షులు శ్యామ్‌సింగ్, కనకట్ల మోహన్‌రావు ముదిరాజ్, విద్యాధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

నెల్లూరు(క్రైమ్): శక్తి యాప్‌పై జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్‌లు, షాపింగ్‌మాల్స్, గృహ సముదాయాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఆపద సమయంలో తక్షణ సహాయం పొందాలని సూచించారు.

సన్మానం

నెల్లూరు సిటీ: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని ఎన్ఎంయూఏ కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ డిస్పెన్సరీ వైద్యురాలు మనోరమను శుక్రవారం సన్మానించారు. ఎన్ఎంయూఏ జిల్లా కార్యదర్శి మురళీమోహన్, కమిటీ జిల్లా అధ్యక్షుడు చెంచయ్య, నాయకులు పెంచలరెడ్డి, సుధాకర్, బాబు పాల్గొన్నారు.

బీజేపీ మద్దతు

నెల్లూరురూరల్: నెల్లూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దాసరి రాజేంద్రప్రసాద్ ప్యానెల్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

కాలువల్లో పూడిక తీయించాలి

నెల్లూరు(బారకాసు): కాలువల్లో పూడికతీత పనులను చేయించి మురుగునీరు సాఫీగా పారేలా చూడాలని నగరపాలక ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చైతన్య పారిశుద్ధ్య అధికారులకు సూచించారు. ఈమేరకు ఆయన స్థానిక 23వ డివిజన్ పడారుపల్లి పరిసర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో చాలా వరకు ఖాళీ స్థలాలు ఉండగా వాటిలో ప్రజలు చెత్తను వేస్తూ అపరిశుభ్రంగా ఉంచడం గమనించారు. అలా ఖాళీ స్థలాల్లో చెత్త వేసే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు పెనాల్టీస్ విధించాలని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారులకు పెనాల్టీలు విధించాలని ఆదేశించారు.

పాలాభిషేకం

నెల్లూరురూరల్: జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు నుంచి వైఎస్సార్ జిల్లా బద్వేల్ వరకు నాలుగు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన ప్రధాని నరేంద్రమోదీకి బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు నగరంలోని బీజేపీ కార్యాలయంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు కారిడార్లతో నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు.



విద్యా హబ్‌గా సింహపురి



డీఈఓ బాలాజీరావు

నెల్లూరు (టౌన్): సింహపురి విద్యా హబ్‌గా వెలుగొందుతోంది. ఎన్నో కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు నెల్లూరు నగరం నిలయంగా మారింది. ఇక్కడ చదువుకునేందుకు రాష్ట్రంలోని సుదూర ప్రాంతాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వస్తున్నారు. నెల్లూరులో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా వైద్యులు, ఇంజినీర్లు, సైంటిస్టులుగా పనిచేస్తున్నారు. పది, ఇంటర్, ఇంజినీరింగ్, మెడికల్ ఎంట్రెన్స్‌ల్లో ఉత్తమ ర్యాంకులు నెల్లూరులో చదువుకున్న విద్యార్థులే సాధించేవారు. ఈ క్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు పలు విషయాలను సాక్షితో పంచుకున్నారు.

సాక్షి : క్వాలిఫైడ్ టీచర్లతో బోధన ఉంటుందా?

డీఈఓ : ప్రతి పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లతో బోధన చేయించాలి. విద్యా సంవత్సరం ప్రారంభమైన తరువాత ఎంఈఓలు, డిప్యూటీ డీఈఓలతో ఆయా పాఠశాలల్లో తప్పనిసరిగా తనిఖీలు చేయిస్తాం. అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది.

సాక్షి : పాఠశాలల్లో సౌకర్యాలు ఎలా ఉండాలి?

డీఈఓ : ప్రతి పాఠశాలలో గాలి, వెలుతురు వచ్చే విధంగా గదులు ఉండాలి. తరగతి గది పెద్దదిగా ఉండాలి. ఎక్కువ మంది విద్యార్థులను ఉంచకుండా పరిమితంగా మాత్రమే ఉంచాలి. ప్రతి పాఠశాలలో అగ్నిమాపక పరికరాలు ఉండాలి. చదువుతో పా టు ఆటలను తప్పనిసరిగా ఆడించాలి. మైదానం తప్పనిసరిగా ఉండాలి.

సాక్షి : ఫలితాల్లో జిల్లా స్థానం?

డీఈఓ : పది ఫలితాల్లో నెల్లూరు జిల్లా రాష్ట్రంలో ఇతర జిల్లాల కంటే ముందంజలో ఉంటుంది. ప్రాథమిక విద్య నుంచే పునాది గట్టిగా ఉన్నప్పుడే ఉన్నత విద్యలో ప్రతిఒక్కరూ రాణించగలరు. బట్టీ విధానానికి స్వస్తి పలికి అర్థవంతంగా బోధిస్తే విద్యార్థులు సులభంగా గ్రహించగలరు.

డిజిటల్ విద్యే లక్ష్యం

నెల్లూరు (టౌన్): వీఆర్ హైస్కూల్లో డిజిటల్ విద్యే లక్ష్యంగా బోధన చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీఆర్ హైస్కూల్‌ను రూ.15 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నాయకులు ఏడుకొండలు, చిరంజీవి, కార్తీక్ పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలు అందించాలి

నెల్లూరు సిటీ: కార్పొరేషన్ అధికారులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గోమతినగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలపై ఆరాతీశారు. పలుచోట్ల వర్షపు నీరు నిలిస్తే నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ నందన్, పబ్లిక్‌హెల్త్ ఎస్ఈ మోహన్ పాల్గొన్నారు.

పురస్కారాల ప్రదానం నేడు

నెల్లూరు(బృందావనం): పురమందిరం ప్రాంగణంలోని ఏసీహాల్లో శనివారం సాయంత్రం 6 గంటలకు ఎన్టీఆర్ పురస్కారాల ప్రదానం ఉంటుందని నిర్వాహకురాలు లావణ్య శుక్రవారం తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ ద్వితీయ వార్షికోత్సవం, ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో భాగంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాస్త్రీయ, వెస్ట్రన్ విభాగాల్లో డ్యాన్స్ పోటీలు, ఎన్టీఆర్, కృష్ణ నటించిన చిత్రాల్లోని పాటల పోటీలు జరుగుతాయన్నారు. అనంతరం పురస్కారాల ప్రదానం, సీనియర్ గాయకులచే సంగీత విభావరి ఉంటుందన్నారు.